ఉత్సాహంగా చీఫ్ మినిష్టర్ కప్ ర్యాలీ

ర్యాలీలో పాల్గొన్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్ 4: సీఎమ్ కప్, టార్చ్ ర్యాలీని శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆటోనగర్ చౌరస్తా నుంచి ధ్యాన్‌చంద్ చౌరస్తా వరకు అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ర్యాలీలో క్రీడాప్రాధికార సంస్థ కో ఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, జిల్లా యువజన క్రీడల అధికారి దామోదర్‌రెడ్డి, మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్ రెడ్డి, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మదన్‌మోహన్, వ్యాయమ ఉపాధ్యాయులు నాగరాజు, స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



శ్రీనివాస్‌రెడ్డికి చెక్కు అందజేస్తున్న నాయకులు

నిజాంపేట, అక్టోబర్4: నిజాంపేటకు చెందిన పెద్దపైడి తిరుమల్‌రెడ్డికు రూ.1.20 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరైంది. శుక్రవారం స్థానిక నాయకులు సీఎంఆర్ఎఫ్ చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్యనారాయణ, నాయకులు మహేందర్, నసీరోద్దీన్, రవీందర్‌రెడ్డి, భూమా గౌడ్, ఎంఎస్ఎస్‌వో మండల కోఆర్డినేటర్ వెంకటేశ్‌గౌడ్, మహేశ్, బాల్‌రాజు, రాజు తదితరులు ఉన్నారు.

యువకుడి ఆత్మహత్య

ఎంబరి లక్ష్మణ్(ఫైల్)

అల్లాదుర్గం,అక్టోబర్ 4: ఆర్థిక ఇబ్బందులతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన అల్లాదుర్గంలో జరిగింది. ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. అల్లాదుర్గం ఎస్సీ కాలనీకి చెందిన ఎంబరి లక్ష్మణ్(23) కూలీ పని చేస్తూ జీవిస్తున్నాడు. సంగారెడ్డికి వెళ్లి పని చేసి దసరా పండుగకు బట్టలు తీసుకొస్తానని చెప్పి, 10 రోజుల కిందట ఇంటి నుంచి వెళ్లాడు. అదే కాలనీకి చెందిన యువకుడు శుక్రవారం ఉదయం అల్లాదుర్గం గ్రామ శివారులోని పటేల్‌చెరువులో యువకుడి శవం తేలి ఉండడంతో కుటుంబీకులకు సమాచారం ఇచ్చాడు. ఘటనా స్థలానికి చేరుకు న్న కుటుంబీకులు మృతదేహాన్ని చూసి లక్ష్మణ్‌గా గుర్తించారు. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

మనస్తాపం చెంది రైతు ఆత్మహత్య

ఎర్ర అశోక్(ఫైల్)

రామాయంపేట, అక్టోబర్ 4: మనస్తాపానికి గురై రైతు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన రామాయంపేట మండలం ఝాన్సీలింగాపూర్ గ్రామంలో శుక్రవారం జరిగింది. వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన ఎర్ర అశోక్(35)కు వ్యవసాయ పొలం వద్ద పక్క పొలం వ్యక్తితో కొన్ని రోజులుగా ఒడ్డు పంచాయతీ నడుస్తున్నది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురై పొలంలో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబీకులు తెలిపారు. రామాయంపేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి భార్య, కూతురు ఉన్నారు.

లారీ, డీసీఎం ఢీకొని ఒకరికి తీవ్ర గాయాలు

శివ్వంపేట, అక్టోబర్ 4: మండలంలోని మగ్దుంపూర్ గ్రామ శివారులో లారీ, డీసీఎం ఢీకొని ఇద్దరికి గాయాలైన ఘటన శుక్రవారం జరిగింది. తూప్రాన్ నుంచి నర్సాపూర్ వెళ్తున్న లారీ నెంబర్ కేఏ 56 5514ను ఎదురుగా వచ్చిన టీఎస్ 02 యూసీ 9866 నంబర్ గల డీసీఎం వేగంగా ఢీకొట్టింది. దీంతో డీసీఎం డ్రైవర్ ఇబ్రహీంకు గాయాలయ్యాయి. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడి ట్రాఫిక్ జాం అయిన విషయం తెలుసుకున్న శివ్వంపేట పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వాహనాల రాకపోకలను పునరుద్ధరించారు. డీసీఎం డ్రైవర్‌ను చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించారు.

ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

బర్ల కృష్ణ(ఫైల్)

కౌడిపల్లి, అక్టోబర్ 4: ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన కౌడిపల్లిలో శుక్రవారం జరిగింది. ఎస్సై రంజిత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బర్ల కృష్ణ (44) వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాడు. అప్పులు అధికం కావడంతో కొన్ని రోజుల నుంచి మనోవేదనకు గురై ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య శోభ ఫిర్యాదు మేరకు కేసు నమో దు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

రైతులతో అవార్డు ఎంక్వైరీ

రైతులతో మాట్లాడుతున్న ఆర్డీవో

నర్సాపూర్,అక్టోబర్4: నర్సాపూర్‌లోని రైతు వేదికలో శుక్రవారం ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి త్రిబుల్ ఆర్‌లో భూములు కోల్పోతున్న రైతులతో అవార్డు ఎంక్వైరీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి మాట్లా డుతూ మండల పరిధిలోని మూసాపేట్, నాగులపల్లి, చిన్నచింతకుంట, రెడ్డిపల్లి రైతులతో అవార్డు ఎంక్వైరీని నిర్వహించారు. ఇందులో రైతులు అడిగిన పలు సందేహాలకు సమాధానం ఇచ్చారు. రైతుల అభిప్రాయాలను స్వీకరించారు. శనివారం శివంపేట్ మండలం ఉసిరికపల్లి, గుండ్లపల్లి, కొత్తపల్లి, పోతులబోగూడ, లింగోజీగూడా గ్రామాల రైతులతో సమావేశం ఉంటుందన్నారు.

ఈజీ మనీ కోసం కటకటాలపాలు

పార్శ్వనాథుడు తీర్థంకర విగ్రహాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి తదితరులు

టేక్మాల్, అక్టోబర్ 4: ఈజీ మనీ కోసం అతి పురాతన విగ్రహాన్ని దొంగలించిన వ్యక్తులు కటకటాల పాలైన ఘటన టేక్మాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం పశ్చిమగోదావరి జిల్లా ఆచంటకు చెందిన చిలుకూరి అనువింద్, తోట జగత్, పెద్దపేటకు చెందిన బండెల శుభానంద్, కృష్ణాజిల్లా నారాయణరావు నగర్‌కు చెందిన పోలిశెట్టి తేజసాయిబాబు, కోటిరెడ్డి పేటకు చెందిన జొన్నలగడ్డ మహేశ్‌బాబు బీటెక్ చదివి హైదరాబాద్‌లో కలిసి ఉంటున్నారు. పురాతన విగ్రహాలను విక్రయించడం తో సులభంగా డబ్బులు సంపాదించవచ్చనుకున్నారు. దీంతో గూగుల్, యూట్యూబ్‌లో ఆదరణ లేకుండా ఉన్న పురాతన దేవాలయాలు, విగ్రహాల గురించి వెతికారు. అందులో టేక్మాల్ మండలం వేల్పుగొండ గుట్టపై జైన మతానికి చెందిన అతి పురాతన పార్శ్వనాథుడు తీర్థంకర పురాతన విగ్రహం గురించి తెలుసుకున్నారు. ఈ విగ్రహాన్ని అమ్మడంతో డబ్బులు సంపాదించవచ్చని, విగ్రహాన్ని దొంగలించారు. జులై 25న అనువింద్, జగత్ వేల్పుగొండకు వచ్చి విగ్రహం ఉన్న ప్రాంతాన్ని పరిశీలించి వెళ్లారు. మరుసటి రోజు (జులై 26) అర్ధరాత్రి ఐదుగురు వాహనం తీసుకుని వేల్పుగొండకు వచ్చారు. వారు అనుకున్నట్లుగా విగ్రహాన్ని ఇక్కడి నుంచి అపహరించుకుపోయారు. అమ్మకానికి పెట్టిన విగ్రహానికి సరైన ధర రాలేదు. అక్టోబర్ 4న విగ్రహాన్ని అమ్మడానికి ప్రయత్నం జరుగుతుందన్న విశ్వసనీయ సమాచారం మేరకు టేక్మాల్ ఎస్సై రాజేశ్ తన బృందంతో వెళ్లి వారిని పట్టుకున్నారు. విగ్రహాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు గ్రామస్తులకు అప్పగించారు. ఈ మేరకు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. డీఎస్పీ ప్రసన్నకుమార్, సీఐ రేణుక, సిబ్బంది ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073. NT-331783-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్రయవిక్రయములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

వార్డుల్లోనే పింఛన్ డబ్బులు ఇవ్వాలి

- గత నెల డబ్బులు ఈ నెలలో ఇస్తున్నారు
- రెండు నెలల పెన్షన్ ఎగ్గొట్టిన ప్రభుత్వం
- ప్రతినెలా పెన్షన్ సక్రమంగా ఇవ్వాలి
- ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

నర్సాపూర్‌లో బాధిత కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

కొల్చారం: గృహ ప్రవేశానికి వచ్చిన ఎమ్మెల్యేను సత్కరిస్తున్న మాజీ ఉప సర్పంచ్ కృష్ణ దంపతులు

చిలిపిచెడ్: సామ్యా తండాల్లో బోనాల్లో పాల్గొని నృత్యాలు చేస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

నర్సాపూర్,అక్టోబర్4: మున్సిపల్ పరిధిలో పింఛన్లను వార్డుల్లోనే ప్రతి నెలా ఇవ్వాలని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి తపాలా అధికారులకు సూచించారు. శుక్రవారం ఎమ్మెల్యే నర్సాపూర్ మున్సిపాలిటీలో నిర్వహిస్తున్న డిజిటల్ ఫ్యామిలీ సర్వేలో పాల్గొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించి పోస్టాఫీస్ వద్ద గల పెన్షన్‌దారుల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు మున్సిపాలిటీలోని కుటుంబ సభ్యుల వివరాలు సేకరించేందుకు డిజిటల్ సర్వే చేయనున్నట్లు తెలిపారు. స్టాఫీస్ వద్ద బారులు తీరిన పెన్షన్‌దారుల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నారు. పండుగకు ముందే మొదటి తేదీ నుంచి పింఛన్ ఇస్తున్నారు కదా అని పింఛన్‌దారులను అడుగగా, ఈ పింఛన్ ఈ నెలది కాదని, గత నెలదని వారు తెలిపారు. ఇంతకు ముందు కూడా జనవరి, ఆగస్ట్ పింఛన్‌ను ఎగ్గొట్టిందన్నారు. ఇప్పటికైనా పింఛన్‌ను ప్రతి నెలా సక్రమంగా అందజేయాలని కోరారు. నర్సాపూర్ పోస్టాఫీస్‌లో 1800 మంది పెన్షన్‌దారులు ప్రతి నెల డబ్బులు తీసుకోవడంలో చాలా ఇబ్బందులు పడుతున్నార ని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ విషయంపై సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టల్ అధికారితో మాట్లాడినట్లు తెలిపారు. పోస్టాఫీస్‌లో డబ్బులు ఇవ్వడానికి మూడు నుంచి నాలుగు రోజులు పడుతుందన్నారు.

సీఎంఆర్ఎఫ్ అందజేసిన ఎమ్మెల్యే

నర్సాపూర్‌లో ఎమ్మెల్యే బాధిత కుటుంబ సభ్యులకు సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేశారు. మున్సిపాలిటీకి చెందిన భానుప్రియ అనారోగ్యంతో ప్రైవేట్ దవాఖానలో చికిత్స చేయించుకున్నది. సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకుంది. ఎమ్మెల్యే సహకారంతో బాధితురాలికి రూ.28 వేలు మంజూరైంది. ఆ చెక్కును ఆమె కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, వైస్ చైర్మన్ నయూమొద్దీన్, కౌన్సిలర్ రాంచందర్, బీఆర్ఎస్ నాయకుడు సత్యంగౌడ్, మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, నాయకులు షేక్‌హుస్సేన్ పాల్గొన్నారు.

సేవాలాల్ మహారాజ్‌కు ఎమ్మెల్యే పూజలు

చిలిపిచెడ్, అక్టోబర్ 4: మండలంలో సామ్యా తండాలో జగదాంబ సేవాలాల్ మహారాజ్ ఉత్సవాలకు ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. మాజీ సర్పంచ్ భిక్షపతి నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే, గిరిజన సాంప్రదాయంలో మహిళలతో కలిసి నృత్యాలు చేశారు.

కొల్చారం మండలంలో ఎమ్మెల్యే పర్యటన

కొల్చారం, అక్టోబర్ 4: మండలంలో ఎమ్మెల్యే పర్యటించారు. కొల్చారంలో మాజీ ఉప సర్పంచ్ కృష్ణ నూతన గృహ ప్రవేశానికి హాజరై, శుభాకాంక్షలు తెలిపారు. కృష్ణ దంపతులు ఎమ్మెల్యేను సత్కరించారు. అనంతరం కొల్చారం, సంగాయి పేట గ్రామాల్లో సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. రంగంపేట మాజీ సర్పంచ్ గోకని ధర్మాగౌడ్ రెండు రోజుల క్రితం మరణించగా అతని కుమారుడు బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎంపిటీసీ గోకని రాజాగౌడ్ కుటుంబాన్ని ఎమ్మెల్యే కలిసి పరామర్శించారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు గౌరీ శంకర్, యువత అధ్యక్షుడు కొనాపూరం సంతోష్ రావు, పీఏసీఎస్ చైర్మన్ లు అరిగె రమేష్, నాగూరి మనోహర్, ముఖ్య నాయకులు ముత్యం గారి సంతోష్ కుమార్, కరెంటు రాజా గౌడ్, నరెందర్ రెడ్డి, ఇంద్రసేనా రెడ్డి, చిట్యాల యాదయ్య, సోమా నర్సింహులు, పాండ్ర వెంకటేశం, చిన్న రాములు, మల్లేశం, అరికెల నాగయ్య పాల్గొన్నారు.

ఘనంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు



శివ్వంపేట: బగలాముఖి శక్తిపీఠంలో గాయత్రీ దేవీగా

పెద్దశంకరంపేటలో దుర్గామాత వద్ద సామూహిక కుంకుమార్చనలు చేస్తున్న మహిళలు

మెదక్ రూరల్: మచవరంలో

నిజాంపేట: గాయత్రీ దేవీ అవతారంలో అమ్మవారిని దర్శించుకుంటున్న పలువురు దంపతులు

చిలిపిచెడ్: చాముండేశ్వరీ అమ్మవారిని దర్శించుకుట్టున్న డీపీవో యాదయ్య, భక్తులు

- దుర్గామాతకు కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు
- పలుచోట్ల గాయత్రీ దేవీగా అమ్మవారి దర్శనం

నిజాంపేట/మెదక్‌రూరల్/పెద్దశంకరంపేట/చిన్నశంకరంపేట/చిలిపిచెడ్, అక్టోబర్4: దేవీ శరన్న రాత్రుల్లో బాగంగా రెండో రోజు శుక్రవారం మెదక్, నిజాంపేట మండలాల్లోని మాచవరం, నిజాంపేటలోని హనుమాన్ ఆలయంలో దుర్గా భవానీ మాతను గాయత్రీ దేవీ రూపంలో అలంకరించారు. పలువురు దంపతులు అమ్మవారి పూజలో పాల్గొన్నారు. పెద్దశంకరంపేటలోని తిర్మలాపురంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా మహిళలు అధికసంఖ్యలో వచ్చి వేదబ్రాహ్మణ పండితుల మంత్రోశ్చరణల మధ్య సామూహిక కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి ఒడిబియ్యాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

చాముండేశ్వరీ నవరాత్రి ఉత్సవాలు

చిలిపిచెడ్ మండలంలోని చిట్కుల్‌లో గల మంజీరానది తీరాన వెలసిన చాముండేశ్వరీ ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. రెండో రోజు అభిషేకాలు, జపాలు, పారాయణాలు నిర్వహించారు. మహాపూజ, మహానివేదన, హారతి, తీర్థప్రసాదాలు అందజేశారు.

కౌడిపల్లి: వెల్కకన్నె గ్రామంలో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు

మెదక్ రూరల్: మచవరంలో హోమం నిర్వహిస్తున్న భక్తులు

చిన్నశంకరంపేట గాయత్రీ దేవిగా

చేగుంట: కర్నాల్‌పల్లిలో గాయత్రీ దేవీగా ..

పాపన్నపేట: ఏడుపాయల్లోని గోకుల్‌షెడ్‌లో పూజలు అందుకుంటున్న దుర్గామాత

ఒక కుటుంబం ఒక కార్డు లక్ష్యంగా డిజిటల్ సర్వే

- సర్వేను పకడ్బందీగా చేపట్టాలి
- అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

నర్సాపూర్: గొల్లపల్లి డిజిటల్ ఫ్యామిలీ సర్వేలో పాల్గొన్న ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి

మెదక్ మున్సిపాలిటీ: డిజిటల్ కార్డు సర్వేను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

చిన్నశంకరంపేట: కామారంలో కుటుంబ డిజిటల్ కార్డు సర్వే నిర్వహిస్తున్న అధికారులు

మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్ 4: ఒక కుటుంబం ఒక కార్డు లక్ష్యంగా డిజిటల్ సర్వేను నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీకి చేపడుతున్న సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పైలట్ ప్రాజెక్టులో భాగంగా మెదక్ మున్సిపల్‌లోని 20వ వార్డులో శుక్రవారం చేపట్టిన ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్వయంగా కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దారిద్ర రేఖకు ఎగువ(బీపీఎల్) సంబంధం లేకుండా ఒక కుటుంబానికి ఒక గుర్తింపు కార్డు అందజేయడానికి, కుటుంబం డాటా అంత ఆ కార్డులో నిక్షిప్తమై ఉండేలా జాతీయస్థాయిలో ఆధార్ కార్డుకు ఎంత ప్రాముఖ్యత ఉందో అదే స్థాయిలో ఫ్యామిలీ కార్డు పని చేసేలా ప్రభుత్వం రూపొందిస్తున్నదన్నారు. మున్సిపాలిటీలో 289 కుటుంబాలు లక్ష్యంగా నాలుగు బృందాలు సర్వే చేస్తున్నట్లు పేర్కొన్నారు. సర్వేలో ఎటువంటి సందేహాలున్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట తహసీల్దార్ లక్ష్మణ్ బాబు, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

పారదర్శకంగా ధ్రువీకరణ పత్రాల పరిశీలన

ఉపాధ్యాయ నియమాక ప్రక్రియకు సంబంధించి అర్హత సాధించిన అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన పారదర్శకంగా చేపట్టాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పత్రాల పరిశీలన పర్యవేక్షించారు. ధ్రువపత్రాల పరిశీలనకు 13 కౌంటర్లు ఏర్పాటు చేశామని, 704 మంది అభ్యర్థులకు 618 మంది పత్రాలు పరిశీలించినట్లు డీఈవో అదనపు కలెక్టర్‌కు వివరించారు. శనివారంతో ధ్రువపత్రాల పరిశీలన పూర్తి అవుతుందన్నారు.

గొల్లపల్లిలో కొనసాగిన డిజిటల్ ఫ్యామిలీ సర్వే

నర్సాపూర్,అక్టోబర్4: మండలంలోని గొల్లపల్లి గ్రామంలో రెండో రోజు డిజిటల్ ఫ్యామిలీ సర్వే కొనసాగింది. ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి ఈ సర్వేను పరిశీలించారు. ఇంటింటికీ తిరుగుతూ కుటుంబ సభ్యుల వివరాలు సేకరించారు. ఆయనతో ఎంపీడీవో మధులత, ఏంపీవో శ్రీనివాస్, అధికారులు ఉన్నారు.

చిన్నశంకరంపేటలో..

చిన్నశంకరంపేట,అక్టోబర్4: మండలంలోని కామారంలో రెండోరోజు కుటుంబ డిజిటల్ కార్డు సర్వేను అధికారులు నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మన్నన్ ఎంపీడీవో దామోదర్, ఎంపీవో గిరిజ రాణి, పంచాయతీ కార్యదర్శి సుహాసిని పాల్గొన్నారు.

సూచించిన మందులే వాడాలి

నిజాంపేట, అక్టోబర్ 4: వ్యవసాయ అధికారులు సూచించిన మందులు వాడాలని ఏవో సోమలింగారెడ్డి అన్నారు. శుక్రవారం నిజాంపేట, చల్మెడలో పొలాలు పరిశీలించారు. ప్రస్తుత పరిస్థితుల్లో వరికి ఆకుముడత, కాటుక తెగులు వస్తున్నాయని, వీటి నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. ఏఈవోలు రాజు, శ్రీలత, రైతు విఠల్ ఉన్నారు.

కమాన్ నిర్మాణానికి రూ.1,01116 విరాళం

నిజాంపేట, అక్టోబర్4: చల్మెడలోని మల్లన్న ఆలయ కమాన్ నిర్మాణానికి నిజాంపేట మాజీ జడ్పీటీసీ పంజా విజయ్‌కుమార్ రూ.లక్ష వెయ్యి నూటపదహార్లు విరాళంగా ఆలయ చైర్మన్ మల్లేశానికి శుక్రవారం అందజేశారు. అనంతరం గ్రామంలో ప్రతిష్ఠించిన దుర్గామాత అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

- రామాయంపేటలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్

అభివాదం చేస్తున్న మహేశ్‌కుమార్‌గౌడ్

రామాయంపేట, అక్టోబర్ 4: కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని, స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతామని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. శుక్రవారం రామాయంపేటకు విచ్చేసిన ఆయనను చౌదరి సుప్రభాత రావు, రాంచంద్రాగౌడ్ ఘనంగా ఆహ్వానించి, ఆధ్య హోటల్ వద్ద సన్మానించారు. ఆయనతో మాజీ ఎంపీపీ రమేశ్‌రెడ్డి, అల్లాడి వెంకటి, కౌన్సిలర్లు యాదగిరి, గంగాధర్, సుందరసింగ్, దేవుని రాజు, చింతల స్వామి, చిలుక స్వామి, విప్లవ్, బైరం కుమార శంకర్, శివ ఉన్నారు.

సీజనల్ వ్యాధుల పై జాగ్రత్తలు తీసుకోవాలి

చిలిపిచెడ్,అక్టోబర్ 4: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలని, ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని డీపీవో యాదయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని చిట్కుల్‌లో గ్రామ కార్యదర్శి తిరుపతి, అంగన్‌వాడీ టీచర్లు, వైద్య సిబ్బందితో కలిసి పారిశుధ్య పనులను పరిశీలించారు. అనంతరం చిట్కుల్ పంచాయతీలోని పలు వీధుల్లో తిరుగుతూ మురుగు నీటిని పారబోశారు. చెత్తను చెత్త కుండీలో వేసి, బ్లీచింగ్ పౌడర్ చల్లారు. మురుగు కాల్వలో ఆయిల్‌బాల్స్ వేయాలని సూచించారు. మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆయా గ్రామాల కార్యదర్శిలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆనంద్, ఎంపీవో శరత్‌రెడ్డి, ఏపీవో శ్యామ్‌కుమార్, కార్యదర్శులు, వైద్య సిబ్బంది, ఆశవర్కర్స్, కార్మికులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

మెదక్ మున్సిపాలిటీ, అక్టోబర్ 4: ఇచ్చిన మాట తప్పి మాదిగలను మోసం చేస్తున్నారని, మాట నిలబెట్టుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డిని ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షుడు యాదగిరి డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో ఎంఆర్పీఎస్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 1న సుప్రీం కోర్టు ఇచ్చిన ఏస్సీ వర్గీకరణ తీర్పుకు సీఎం రేవంత్‌రెడ్డి విరుద్ధంగా వ్యవహిస్తున్నారన్నారు. ఎస్సీ వర్గీకరణ చేసే హక్కు రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం ఉన్నదని సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పిందన్నారు. నేటి వరకు ఎస్సీ వర్గీకరణ అమలులోకి తీసుకురాలేదన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 9న రాష్ట్రవ్యాప్తంగా నల్ల జెండాలతో నిరసన తెలుపనున్నట్లు యాదగిరి పేర్కొన్నారు.

బస్సులో బంగారం చోరీ

చేగుంట, అక్టోబర్4: బస్సులో ఆరుతులాల బంగారం చోరీ అయిన ఘటన మండలంలోని మక్కరాజిపేట గ్రామంలో శుక్రవారం జరిగింది. గ్రామానికి చెందిన పాశం చందన కొంపల్లిలో నివాసం ఉంటుంది .బతుకమ్మ పండగ కోసం కొంపల్లిలో ఆర్టీసీ బస్సు ఎక్కి చేగుంటలో బస్సు దిగి ఇంటికి వెళ్లిన తరువాత బ్యాగు చూసు కోగా, డబ్బాలో పెట్టిన నల్ల పూసల దండ, కమ్మలు, ఉంగరం, చెవి మాటీలు సుమారు ఆరు తులాల బంగారు వస్తువులు కనిపించక పోవడంతో శుక్రవారం బాధితురాలు చందన చేగుంట పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కందిపంటలో యాజమాన్య పద్ధతులపై శిక్షణ

శివ్వంపేట, అక్టోబర్ 4: పెద్దగొట్టిముక్ల గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం తునికి, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కంది పంటల సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతులకు శిక్షణ నిర్వహించారు. కందిలో ఆకుచుట్టు పురుగు గమనించినట్లయితే క్లోరోపైరిఫాస్ 2.5 ఎంఎల్ నీటిని కలిపి పిచికారీ చేయాలని సూచించారు. ఎండు తెగులు గమనించినట్లయితే కాపర్ ఆక్సి క్లోరైడ్ లీటర్ నీటికి 3 గ్రాములు లేదా ట్రైకోడెర్మా విరిడే లీటర్ నీటికి 5 ఎంఎల్ చొప్పున కలిపి మొక్కల మొదట్లో వేసుకోవాలన్నారు. డాక్టర్ ఎస్ డి. నల్కర్, సీనియర్ సైంటిస్ట్ ఇన్ హెడ్ డాక్టర్ ఎన్.ప్రతాప్ రెడ్డి, సేద్య విభాగ శాస్త్రవేత్త సిఎఫ్ఎల్‌డి ఇంచార్జ్, రవి కుమార్, కీటక శాస్త్రవేత్త లావణ్య, లావణ్య, ఏఈఓ సుభాష్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి పాల్గొన్నారు.

మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం

చిన్నశంకరంపేట, అక్టోబర్4: మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని ఎస